# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 10 సంచిక : 40 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 14 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME 10 ISSUE :40 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 14 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏపీలో స్థానిక ఎన్నికలకు నేడు షెడ్యూల్ విడుదల

- ఏపీలో స్థానిక సమరానికి మోగిన నగారా!
- మూడు దశల్లో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు!
- తొలి విడతలో మున్సిపల్ ఎన్నికలు
- విజయవాడలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు

- మిగతా 2లో

## ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా ‘స్వాతిరెడ్డి’ నియామకం

- ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలిగా ‘స్వాతిరెడ్డి’
- ఆమె నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- గత ఎన్నికల ముందు సోషల్ మీడియాలో వేధింపులు ఎదుర్కొన్న స్వాతిరెడ్డి
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచినందుకు టీడీపీ ప్రభుత్వంలో గుర్తింపు

- మిగతా 2లో



## దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది

- బెజవాడలో విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమం
- ఒకే వేదికపై ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్
- యువత ఉత్సాహాన్ని చూసి పులకించిన చంద్రబాబు
- విజయవాడ ఉత్సవాల వేదికగా గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై కీలక ప్రకటన
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి
- యువత ఉత్సాహం చూస్తుంటే 2047 నాటికి భారత్ నంబర్ వన్‌గా నిలుస్తుందని ధీమా
- రాష్ట్రాలు వేరైనా దేశాభివృద్ధే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టీకరణ








### విజయవాడ ఉత్సవ్ 2.0.. వేదికపై మెరిసిన చంద్రబాబు, విజయ్

- విజయవాడ దసరా ఉత్సవాల్లో కలిసి పాల్గొన్న సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్
- వేడుకలకు ముందు ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య కీలక భేటీ
- తెలుగు గంగ, గోదావరి-కావేరి అనుసంధానంపై చర్చించిన నేతలు
- ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్
- పున్నమి ఘాట్‌లో ఇద్దరు సీఎంలకు అభిమానులు, ప్రజల నుంచి భారీ స్పందన

## చెన్నైకి తాగునీరు ఇవ్వండి

### చంద్రబాబును కోరిన సీఎం విజయ్

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:తమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే

- మిగతా 2లో








## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

- ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్
- తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని గతంలో క్యాట్ ఇచ్చిన ఆదేశాలు
- క్యాట్ తీర్పుపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేసిన ఆమ్రపాలి
- ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పుపై సర్వత్రా ఆసక్తి

- మిగతా 2లో



## కేంద్ర మంత్రి పదవికి డాక్టర్ ఎల్. మురుగన్ రాజీనామా

పెన్ పవర్ డెస్క్: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తోన్న వేళ దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర సమాచార ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తన పదవికి రాజీనామా చేశారు.

- మిగతా 2లో

## ఏపీ స్థానిక సమరం: కూటమిలో సీట్ల సర్దుబాటుపై తీవ్ర కసరత్తు..

- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల వేళ ఎన్డీయేలో జోరందుకున్న సీట్ల పంపకాల చర్చలు
- ముందుగా జనసేనతో డీల్ ఖరారు చేసి, ఆపై బీజేపీతో చర్చించాలని చంద్రబాబు నిర్ణయం
- తమ త్యాగాలకు గుర్తింపుగా తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరిన పవన్
- మంగళవారం రాత్రి సీఎం నివాసంలో టీడీపీ, జనసేన నేతల తుది భేటీ
- అక్టోబర్ 14న నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో చర్చల్లో పెరిగిన వే

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై మంతనాలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. మంగళవారం నాడు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతల మధ్య చర్చలు తారాస్థాయికి చేరాయి. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటును సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.





## కేంద్రంపై ఉమ్మడి పోరాటం..

### మోదీ, షా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది

- ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం తమ పోరాటం ఆగదని స్పష్టం చేసిన విపక్షాలు
- నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదా రద్దును తీవ్రంగా ఖండన
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించిన కూటమి నేతలు

- మిగతా 2లో

## ఓటములకు ఓటర్ల జాబితా కారణమా? రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో నిరసనలు చేస్తున్న రాహుల్‌పై అమిత్ షా విమర్శలు
- గుజరాత్ స్థానిక ఎన్నికల ఓటమికి ఓటర్ల జాబితా సవరణ కారణమా అని ప్రశ్న
- గాంధీనగర్‌లో 41 ఏళ్లుగా కాంగ్రెస్ గెలవలేదని గుర్తుచేసిన హోంమంత్రి
- ప్రధాని మోదీకి ప్రజామద్దతుకు గుజరాత్ విజయమే నిదర్శనమని వ్యాఖ్య

- మిగతా 2లో



## స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి

### కేంద్రానికి ఆరెస్సెస్ అనుబంధ సంస్థ విజ్ఞప్తి

- స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు అనుమతులు నిలిపివేయాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు బాధ్యతారహితమన్న స్వదేశీ జాగరణ్ మంచ్
- జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- విదేశీ కంపెనీకి బదులు దేశీయ సేవలను ప్రోత్సహించాలని సూచన

- మిగతా 2లో




## లడఖ్ పేర్లపై చైనా అక్కసు.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్

- లడఖ్‌లోని 28 ప్రాంతాలకు పేర్లు ఖరారు చేసిన కేంద్రం
- భారత్ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన చైనా
- లడఖ్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- చైనా వాదనలతో వాస్తవాలు మారవని భారత్ ఘాటు జవాబు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# ఓటములకు ఓటర్ల జాబితా కారణమా? రాహుల్ గాంధీపై అమిత్ షా ఫైర్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సహా ఇతర ప్రాంతాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కారణమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ఇటీవల వచ్చిందేనని, కానీ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలను చవిచూస్తోందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.మంగళవారం 'ఇండియా' కూటమి నేతలు, విద్యార్థి సంఘాలతో సమావేశమైన అనంతరం రాహుల్ గాంధీ మీడియా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, సీఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే తమ పోరాటమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

రాహుల్ మీడియా సమావేశం ముగిసిన వెంటనే స్పందించిన అమిత్ షా, గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. "గుజరాత్ ప్రజల మనోగతాన్ని ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయి. యావత్ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనుక కొండలా నిలబడి ఉందన్న విషయాన్ని ఈ విజయం చాటిచెప్పింది. గాంధీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44 స్థానాలకు గాను బీజేపీ 38 చోట్ల ఘన విజయం సాధించింది. గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఓటు బ్యాంకు 10 శాతం పెరిగింది. రాహుల్ గాంధీకి నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. గాంధీనగర్‌లో గత 41 ఏళ్లుగా కాంగ్రెస్ ఒక్క ఎన్నికలోనూ విజయం సాధించలేదు" అని ఆయన గుర్తుచేశారు."రాహుల్ జీ, ఈ ఫలితాలకు కూడా ఓటర్ల జాబితా సవరణే కారణమని అంటారా? ప్రధాని మోదీకి, బీజేపీకి ఉన్న ప్రజాదరణను మీరు తోసిపుచ్చుతారా? మీరు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒకప్పుడు అధికారంలో ఉన్న కీలక ప్రాంతంలో 41 ఏళ్లుగా గెలవలేకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరిల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది" అని అమిత్ షా ఎత్తి చూపారు.ఢిల్లీలో వివిధ పార్టీల కార్యకర్తలను, జనాలను పోగేసినంత మాత్రాన దేశ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోలేరని ఆయన హితవు పలికారు. "దేశ ప్రజల వాస్తవ గొంతుక పొలాల్లో, గ్రామాల్లో, మారుమూల కొండలు, అడవులు, నదీ తీరాల్లో ఉంది. మీకు అక్కడి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు వంటి అనేక రాష్ట్రాల్లో ప్రజలు దశాబ్దాలుగా కాంగ్రెస్‌ను తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రతికూల రాజకీయాలు మానుకుని ప్రజలతో మమేకం కావాలి" అని ఆయన సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల్లోనూ రాహుల్ గాంధీ, ఆయన మిత్రపక్షాలకు బీజేపీ–ఎన్డీయే కూటమి మరో భారీ ఓటమిని రుచి చూపిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## చెన్నైకి తాగునీరు ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి

చర్చలు జరిగాయి.ముఖ్యమంత్రి విజయ్‌కు, ఆయన వెంట వచ్చిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చెన్నై నగర తాగునీటి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింతగా సహకరించాలని సీఎం విజయ్ అభ్యర్థించారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా నదిలో జలాల లభ్యత గణనీయంగా తగ్గి, ఏపీలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, పొరుగు రాష్ట్ర దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికే ఒప్పందం ప్రకారం చెన్నై నగరానికి 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ప్రాజెక్టులలో నీటి లభ్యత, అవసరాలను బేరీజు వేసుకుని, మరికొంత నీటిని విడుదల చేసే అంశాన్ని కచ్చితంగా పరిశీలిస్తామని ఆయన విజయ్‌కు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే గోదావరి–కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు ఆవశ్యకతను చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ బృహత్తర పథకం రెండు రాష్ట్రాలకే కాకుండా దేశానికే మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

## కేంద్రంపై ఉమ్మడి పోరాటం..
### మోదీ, షా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది

ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విపక్షాలు మంగళవారం స్పష్టం చేశాయి. న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు ఎలాంటి పాత్ర పోషించినా, పోషించకపోయినా తమ ప్రతిఘటన ఆగదని తేల్చిచెప్పాయి. నిరసనల వేదికగా జంతర్ మంతర్‌కు ఉన్న గుర్తింపును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించాయి.ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీతో పాటు ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) సహా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు కీలక నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల అనంతరం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు రాహుల్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మాకు సుప్రీంకోర్టు, ప్రధాన న్యాయమూర్తి, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవం ఉంది. వారు తమ బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాం. ఏ వ్యవస్థ స్పందించినా, స్పందించకపోయినా మా రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుంది, అంతిమంగా విజయం సాధిస్తుంది" అని అన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసి అంత సులభంగా తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఓట్ల దొంగతనానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. "ఈ కుట్రకు ప్రధాన రూపశిల్పి మోదీ కాగా, అమలు చేసిన వ్యక్తులు అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ అని, వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని వారు గ్రహించాలి. వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని హామీ ఇస్తున్నాం" అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**జంతర్ మంతర్‌పై పోరాటం**

నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదాను ప్రభుత్వం రద్దు చేయడాన్ని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వంలోని భయం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విమర్శించారు. జంతర్ మంతర్‌ను తిరిగి దక్కించుకోవడానికి పోరాడతామని సీపీఐ నేత డి. రాజా ప్రకటించారు. రాబోయే రోజుల్లో 'ఇండియా' కూటమి చేపట్టే ప్రతీ కార్యక్రమంలోనూ జంతర్ మంతర్ వైపు మార్చ్ చేసే ప్రయత్నం ఉంటుందని కూటమి వర్గాలు తెలిపాయి.

సీపీఎం పొలిట్‌బ్యూరో సైతం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించింది. శాంతియుత నిరసన హక్కును బలహీనపరిచేందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపించింది.

ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నేతలు సైతం బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగం ప్రమాదంలో పడటంతోనే ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమయ్యాయని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అన్నారు. 'ఓట్ల దొంగతనం'లో పాలుపంచుకున్న జ్ఞానేశ్ కుమార్, ఇతర అధికారులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని తృణమూల్ నేత సాగరిక ఘోష్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఈసీని పదవి నుంచి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తెలిపారు.

# దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు.

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి–కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు.వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

**విజయవాడ ఉత్సవ్ 2.0.. వేదికపై మెరిసిన చంద్రబాబు, విజయ్**

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలిచే అరుదైన దృశ్యం విజయవాడలో ఆవిష్కృతమైంది. ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ 2.0 (దసరా ఉత్సవాలు) వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఒకే వేదికను పంచుకున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని పున్నమి ఘాట్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం విజయ్‌కు, చంద్రబాబు ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకలకు ముందు ఇరువురు ముఖ్యమంత్రులు ప్రత్యేకంగా సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. దశాబ్దాలుగా రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ భేటీ సాగింది. ముఖ్యంగా, తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కృష్ణా జలాల సరఫరా కొనసాగింపు, ప్రతిష్ఠాత్మకమైన గోదావరి–కృష్ణా–కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా చర్చించుకున్నట్లు తెలిసింది.అంతకుముందు, విజయవాడ పర్యటనకు వచ్చిన సీఎం విజయ్, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, విజయ్ ఇద్దరూ ఒకే కాన్వాయ్‌లో పున్నమి ఘాట్‌కు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడవునా అభిమానులు, ప్రజలు వారికి నీరాజనాలు పలికారు.కృష్ణా నదీ తీరాన ఏర్పాటు చేసిన వేదికపై ఇరువురు నేతలు ఆశీనులై సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరఫున చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్‌ను సత్కరించారు. ఈ పర్యటన కేవలం సాంస్కృతిక వేడుకలకే పరిమితం కాకుండా, రెండు పొరుగు రాష్ట్రాల మధ్య సహకారానికి, జల వివాదాల పరిష్కారానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలకు నేడు షెడ్యూల్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) షెడ్యూల్‌ను ఖరారు చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం ఉదయం 11:30 గంటలకు విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి, పూర్తి షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది.మొత్తం మూడు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నట్టు తెలుస్తోంది. తొలి విడతలో పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా బుధవారమే విడుదల చేసే అవకాశాలున్నాయి. రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మూడో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళిక సిద్ధం చేసినట్టు సమాచారం.

ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల నుంచి గెజిట్ నోటిఫికేషన్లు ఇప్పటికే ఎన్నికల సంఘానికి చేరాయి. దీంతో షెడ్యూల్ విడుదలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 11.30 గంటలకు విజయవాడ ఎం.జీ. రోడ్డులోని నూతన హెచ్‌ఓడీ భవనంలో ఉన్న రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో కమిషనర్ పునేఠా ఈ వివరాలను మీడియాకు వెల్లడించనున్నారు. ఈ మేరకు ఎస్ఈసీ కార్యదర్శి మీడియాకు ఆహ్వానం పంపారు.

# ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతిరెడ్డి' నియామకం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా 'స్వాతి రెడ్డి' (గౌతమి శ్వేత కోట) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీకి గట్టి మద్దతుదారురాలిగా ఆమెకు గుర్తింపు ఉంది.గత ఎన్నికల ముందు 'స్వాతిరెడ్డి' సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన వేధింపులను, ట్రోలింగ్‌ను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో ఆమె టీడీపీకి మద్దతుగా తన గళాన్ని బలంగా వినిపించారు. ప్రతికూల పరిస్థితుల్లో, వేలాది మంది నుంచి ఆన్‌లైన్‌లో విమర్శలు ఎదురైనప్పటికీ ఆమె వెనకడుగు వేయకుండా పార్టీ వైఖరికి కట్టుబడి నిలిచారు.

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తోంది. ఈ క్రమంలో 'స్వాతిరెడ్డి' సేవలను గుర్తించి, ఆమెకు మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా కీలక బాధ్యతలు అప్పగించారు. ఆమె నియామకంపై టీడీపీ శ్రేణులు, మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి నుంచి ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి.

**లోకేశ్ అన్న చెప్పింది ముమ్మాటికీ నిజం: స్వాతిరెడ్డి**

తన నియామకంపై స్వాతిరెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. " నన్ను గుర్తించిన నా దేవుడు, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారికి, అలాగే నన్ను గుర్తించిన నా అన్న లోకేశ్ గారికి సదా ఋణపడి ఉంటాను. ఈ రోజు మీరు నాకు ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీరు నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. "కార్యకర్తే అధినేత" అని లోకేశ్ అన్న చెప్పిన మాటలు ముమ్మాటికీ నిజం. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నా పార్టీ తెలుగుదేశం కోసం కష్టపడుతూనే ఉంటాను" అంటూ ట్వీట్ చేశారు.

## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్

సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తన క్యాడర్ కేటాయింపు వివాదంపై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. దీంతో ఆమె క్యాడర్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠ కొనసాగుతోంది.

రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్, ఆమెను ఏపీకి కేటాయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయడంతో పాటు, తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది.అయితే, క్యాట్ వెలువరించిన ఈ తీర్పుపై తెలంగాణ హైకోర్టు గతంలో స్టే విధించింది.

దీంతో క్యాట్ ఆదేశాల అమలు నిలిచిపోయింది. హైకోర్టు ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి ఉన్నత న్యాయస్థానంలోనే మరో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. హైకోర్టు వెలువరించే తుది తీర్పుతో ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపు వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఏపీ స్థానిక సమరం: కూటమిలో సీట్ల సర్దుబాటుపై తీవ్ర కసరత్తు..

- మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 14న ఎన్నికల షెడ్యూల్ వెలువడవచ్చన్న అంచనాల నేపథ్యంలో, ఆ లోపే పంపకాలను పూర్తి చేసి ఐక్యంగా బరిలోకి దిగాలని కూటమి భావిస్తోంది.ఈ క్రమంలో భాగంగా నేడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. రెండు రోజుల్లో వీరి మధ్య ఇది రెండో దఫా చర్చలు కావడం గమనార్హం. అయితే, బీజేపీతో చర్చలను కొలిక్కితెచ్చే ముందు, జనసేనకు కేటాయించాల్సిన సీట్లపై ఒక స్పష్టతకు రావాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం, పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు నేరుగా జనసేన కార్యాలయానికి వెళ్లి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.తాజా సమాచారం ప్రకారం, మంగళవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో టీడీపీ, జనసేన నేతలు మరోసారి భేటీ కానున్నారు. ఈ సమావేశంలోనే సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యమైన నగరపాలక సంస్థల మేయర్ అభ్యర్థుల ఎంపికపైనా ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జనసేన, బీజేపీలు తమ బలాబలాల ఆధారంగా ఆశిస్తున్న స్థానాల జాబితాను చంద్రబాబుకు అందజేశాయి. పార్టీల గెలుపు అవకాశాలను బట్టి సీట్ల కేటాయింపు ఉంటుందని కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత వారం కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య సీట్ల పంపకాలు, ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.ఈ చర్చల నేపథ్యంలో, అక్టోబర్ 11న పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కూటమి ఏర్పాటు, విజయం కోసం జనసేన, జనసైనికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపుగా మిత్రధర్మాన్ని అనుసరించి స్థానిక సంస్థల్లో తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. "2024 ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడాం. ఇప్పుడు జరగబోయే స్థానిక ఎన్నికలు జనసైనికుల భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని ఆశిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

2014లో కూడా జనసైనికులు త్యాగాలు చేశారని పవన్ తెలిపారు. "2014లో కూటమికి మద్దతుగా నిలిచినప్పుడు ఒక్క జనసైనికుడు కూడా పదవి ఆశించలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని నిస్వార్థంగా పనిచేశారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి పార్టీ కోసం, కూటమి కోసం ఎన్నో త్యాగాలు చేశారు" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల ద్వారా, స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ శ్రేణులకు న్యాయం జరగాలనే సంకేతాన్ని పవన్ బలంగా పంపారు. దీంతో సర్దుబాటు ప్రక్రియలో జనసేన డిమాండ్లకు ఎలాంటి ప్రాధాన్యం లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## స్టార్‌లింక్‌కు అనుమతులు ఆపండి: కేంద్రానికి ఆరెస్సెస్ అనుబంధ సంస్థ విజ్ఞప్తి

ప్రముఖ పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు భారత్‌లో అనుమతులు మంజూరు చేయవద్దని, ఇందుకు సంబంధించిన ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ (ఎస్‌జేఎం) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ భారత ప్రభుత్వం, వ్యాపార వర్గాలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎస్‌జేఎం, ఇవి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలని ఆరోపించింది.ఈ అంశంపై స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కో–కన్వీనర్ అశ్వినీ మహాజన్ మాట్లాడుతూ, "భారత్‌లో అనుమతుల జాప్యంపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారహితమైనవి. వాణిజ్య కార్యకలాపాల కోసం అనుమతులు కోరిన సంస్థ, ఆ ప్రక్రియ కొనసాగుతుండగానే ప్రభుత్వంపై, దేశీయ వ్యాపార వర్గాలపై విమర్శలు చేయడం సమంజసం కాదు. నిబంధనల ప్రకారం అనుమతులు పొందకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఒత్తిడి పెంచే ప్రయత్నంగా ఇది కనిపిస్తోంది" అని విమర్శించారు."జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఏమాత్రం రాజీ పడకూడదు. ఉక్రెయిన్, ఇరాన్, రష్యా, చైనా, తైవాన్ వంటి పలు దేశాల్లో స్టార్‌లింక్ సేవలు ఇప్పటికే వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో, జాతీయ భద్రత దృష్ట్యా స్టార్‌లింక్‌ను నిరోధించే పూర్తి హక్కు భారత్‌కు ఉంది. మన నిర్ణయం అమెరికా వంటి వాణిజ్య భాగస్వాములకు సైతం ఒక స్పష్టమైన సందేశాన్ని పంపుతుంది" అని మహాజన్ పేర్కొన్నారు.ఒకవేళ జాతీయ భద్రత కారణాలతో స్టార్‌లింక్‌కు అనుమతులు నిరాకరిస్తే, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రోత్సహించేందుకు గొప్ప అవకాశం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం మన సొంత సాంకేతికతతో ఇంటర్నెట్ సేవలను అందించవచ్చని సూచించారు. ప్రస్తుతం స్టార్‌లింక్ దరఖాస్తు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న తరుణంలో, ఎస్‌జేఎం చేసిన ఈ విజ్ఞప్తి ప్రాధాన్యత సంతరించుకుంది.

## లడఖ్ పేర్లపై చైనా అక్కసు.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్

లడఖ్‌లోని 28 వ్యూహాత్మక ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పేర్లు ఖరారు చేయడంపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చర్య చట్టవిరుద్ధమని చైనా ఆరోపించగా, భారత్ అత్యంత ఘాటుగా స్పందించింది. లడఖ్ భారత్‌లో విడదీయరాని అంతర్భాగమని, చైనా ఆరోపణలు ఈ వాస్తవాన్ని మార్చలేవని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, లడఖ్ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకుంది. శిఖరాలు, కనుమలు, జలవనరులతో సహా మొత్తం 28 ప్రదేశాలకు ప్రామాణిక పేర్లను నిర్ణయించి, వాటిని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లో చేర్చనున్నారు. దీనివల్ల ఆయా ప్రాంతాలకు సంబంధించి స్పష్టమైన గుర్తింపు, అవగాహన పెరుగుతుందని విదేశాంగ శాఖ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.తన భౌగోళిక రికార్డులను పటిష్ఠం చేసుకునేందుకే భారత్ ఈ చర్యలు చేపట్టింది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ, భారత్ ఏకపక్షంగా ఏర్పాటు చేసిన 'కేంద్రపాలిత ప్రాంతం లడఖ్'ను తాము ఎన్నడూ గుర్తించలేదని వ్యాఖ్యానించారు. "భారత్ ప్రకటిం చిన ప్రామాణిక పేర్లను మేము వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్య చట్టవిరుద్ధం, చెల్ల దు. చైనా–భారత్ సరిహద్దులోని పశ్చిమ సెక్టార్‌లోని ఆ ప్రాంతాలు ఎల్లప్పు డూ చైనా భూభాగాలే" అని ఆమె వాదించారు.చైనా వాదనలను భారత్ తీవ్రంగా ఖండించింది. "కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్ భారత్‌లో విడదీ యరాని అంతర్భాగం. ఈ సుస్థిర వాస్తవాన్ని చైనా ఎంతగా వ్యతిరేకించినా మార్చలేదు" అని విదేశాంగ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## కేంద్ర మంత్రి పదవికి డాక్టర్ ఎల్. మురుగన్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ప్రధాని మోడీకి రాజీనామా లేఖను పంపించారు. అలాగే రాజ్యసభ సభ్యత్వానికి కూడా మురుగన్ రిజైన్ చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మంగళవారం (అక్టోబర్ 13) ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పూర్తిగా సమయం కేటాయించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.

తమిళనాడులో బీజేపీ విజయం కోసం క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి మళ్లీ పని చేస్తానని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ మాతకు, తమిళనాడుకు సేవ చేయడం నా జీవితంలో లభించిన గొప్ప గౌరవమని మురుగన్ పేర్కొన్నారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టి కేంద్ర మంత్రివర్గంలో పనిచేయడం నా జీవితంలో లభించిన గొప్ప అదృష్టమన్నారు.

**మురుగన్ పొలిటికల్ కెరీర్:**

మోడీ 3.0 కేబినెట్?లో డాక్టర్ ఎల్. మురుగన్ సమాచార, ప్రసార శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. 2017 నుంచి 2020 వరకు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ తమిళనాడు యూనిట్ అధ్యక్షుడిగా కూడా మురుగన్ సేవలందించారు.

మరోసారి కేబినెట్ విస్తరణ ప్రచారంకేంద్ర మంత్రి మురుగన్ రాజీనామాతో కేంద్ర కేబినెట్ విస్తరణ ప్రచారం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రధాని మోడీ తన కేబినెట్?ను పునర్వ్యవస్థీకరించనున్నట్లు గత కొన్ని రోజులుగా ఢిల్లీ రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దేశంలో జెన్ జెడ్ నిరసనలు, 2029 పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త కేబినెట్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యువతకు మరింత చేరువయ్యేందుకు పలువురు సీనియర్లను పక్కన పెట్టి కేబినెట్?లోకి యువ నాయకులను తీసుకోనున్నట్లు టాక్ నడుస్తోంది.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి



- నిబంధనల ప్రకారం పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 13 :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లతో పాటు మహిళా కోటాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేసి, మంగళవారం సాయంత్రంలోగా ప్రక్రియను పూర్తి చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రిజర్వేషన్ల ఖరారులో ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.మంగళవారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పర్యావరణ, అటవీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్ కృష్ణ తేజ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్రస్థాయి అధికారులు జిల్లా కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. తొలుత ఎస్టీలకు, అనంతరం ఎస్సీలకు, ఆ తర్వాత బీసీలకు రాజ్యాంగ నిబంధనలు, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా, బీసీ రిజర్వేషన్లను పట్టణ, పంచాయతీరాజ్ శాఖల గణాంకాలు, డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల మేరకు రూపొందించాలని సూచించారు. గతంలో ఎస్సీ జనాభా శాతం అధికంగా ఉన్న పంచాయతీలకు ప్రాధాన్యం ఇచ్చే విధానానికి భిన్నంగా, ఈసారి మండల జనాభాతో పాటు ఆయా పంచాయతీల్లో సంబంధిత వర్గాల జనాభా శాతాన్ని పరిగణనలోకి తీసుకుని రిజర్వేషన్లు కేటాయించాలని వివరించారు.స్థానిక సంస్థల్లోని ప్రధాన పదవులతో పాటు వార్డు స్థానాలకు కూడా మహిళా రిజర్వేషన్లు వర్తిస్తాయని కలెక్టర్ తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వుడ్ స్థానాలతో పాటు జనరల్ కేటగిరీలోనూ మహిళలకు రిజర్వేషన్లు కేటాయించాలని అధికారులకు సూచించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన పింక్, వైట్ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మాన్యువల్స్, స్టాట్యూటరీ, నాన్-స్టాట్యూటరీ ఫారాలను ఆయా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర విధులకు దూరంగా ఉండి ఎన్నికల నిర్వహణపైనే దృష్టి సారించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్, జోనల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు), పోలింగ్ సిబ్బంది నియామకం,శిక్షణ కార్యక్రమాలు,ఎన్నికల సామగ్రి సేకరణ వంటి అంశాలపై ముందస్తు సన్నద్ధతతో ఉండాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పే నాయక్, జిల్లా పంచాయతీ అధికారి పి. రవికుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెన్ పవర్
## కాకినాడ
## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా




# టీడీపీలో చేరిన మాజీ ఎంపీటీసీ



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** జగ్గంపేటలో మండల టీడీపీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ ఆకుల సూర్యభవాని, శ్రీధర్ దంపతులు 100 మందితో కలిసి వైసీపీకి రాజీనామా చేసి కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ జ్యోతుల నవీన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధి చేసే నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అలాంటి నాయకులకు సంపూర్ణ మద్దతు ఇస్తే రాష్ట్రం, నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని జ్యోతుల నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, ఎస్ఏ గఫూర్, పీల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ నామస్మరణతో పులకించిన గంధంవారిపాలెం

**వంటిపల్లి పాపారావు దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం**



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:** శ్రీ దేవీ శరన్నవరాత్రుల పవిత్ర వేళ.. అమ్మవారి నామస్మరణతో గంధంవారిపాలెం గ్రామం భక్తిభావంతో పులకించింది. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గమ్మ ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. దేవరపల్లి శివారు గంధంవారిపాలెంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు, వారి సతీమణి కాశీ విశాలాక్షి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన కార్యక్రమాల్లో పంచగవ్యం, వరుణ పూజలు, అగ్ని ప్రతిష్ఠ, అంకురారోపణ, ధ్వజారోహణ, వాస్తుహోమం, వాస్తుబలి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, పంచశయ్యాధివాసం, సర్వదేవతా హోమాలు, మంత్రపుష్పం కార్యక్రమాలను పండితులు శాస్త్రోక్తంగా చేపట్టారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ వి. వైద్యనాథ్ బ్రహ్మత్వంలో, పూజ్య వెంకట విశ్వనాథశర్మ (పండు) ఆచార్యత్వంలో, బ్రహ్మశ్రీ ఆర్. సత్యసాయి సహచారత్వంలో నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రాణప్రతిష్ఠ, కళాన్యాసం, కుంభ కార్యక్రమం, గోదృష్టి, పూర్ణాహుతి, ఆచార్యపూజ, శాంతి పూజలు, ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు శ్రీ విజయ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించనున్నారు. దేవీ శరన్నవరాత్రుల పవిత్ర సమయంలో అమ్మవారి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది. భక్తులంతా విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి





- రిజర్వేషన్ల ఖరారులో పారదర్శకత పాటించాలి
- నిబంధనల ఉల్లంఘనకు తావులేకుండా కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారు, డేటా పరిశీలన, ఎన్నికల ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, ప్రత్యేక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, ఆంధ్రప్రదేశ్ సీఎండిఎ అధికారి సంపత్, ఎంఎ మరియు ఎండి అధికారి సురేష్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, మున్సిపల్ పరిపాలన శాఖల ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఎన్నికల సన్నద్ధత చర్యలు చేపట్టాలని సూచించారు.

### రిజర్వేషన్ల ఖరారులో నిబంధనలే ప్రామాణికం

పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో వార్డులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీపీ తదితర స్థానాలకు రిజర్వేషన్ల కేటాయింపులో ఎలాంటి పొరపాట్లకు, విచక్షణాధికారాలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు 2011 జనాభా లెక్కలను, బీసీ రిజర్వేషన్లకు సంబంధిత ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన గణాంకాలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారులో రాష్ట్ర ఎన్నికల సంఘం పోర్టల్‌లో నమోదైన నిర్ధారిత ఓటర్ల జాబితా సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా పరిగణించాలని ఆదేశించారు.వార్డుల పునర్విభజన నేపథ్యంలో రిజర్వేషన్ల రోస్టర్‌ను వర్తించే నిబంధనల ప్రకారం అమలు చేయాలని, ఎస్టీ, ఎస్సీ, బీసీ కేటగిరీలకు రిజర్వేషన్లు కేటాయించిన అనంతరం మహిళలకు వర్తించే సమాంతర రిజర్వేషన్లను నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలన్నారు. గత రిజర్వేషన్ల రోస్టర్, కొత్తగా ఏర్పడిన వార్డులు, స్థానాలకు వర్తించే విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి తుది నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

### గ్రామీణ స్థానిక సంస్థలకు జీవో నెం.154 మార్గదర్శకాలు

పంచాయతీరాజ్ సంస్థల రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.154లోని మార్గదర్శకాలను అధికారులు పూర్తిగా అవగాహన చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు జిల్లా కలెక్టర్లు బాధ్యత వహించనుండగా, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల ప్రక్రియను ఆర్డీవోలు పర్యవేక్షిస్తారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల స్థానాల కేటాయింపును సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు.షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రత్యేక రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఎంపీటీసీ స్థానాల్లో ఎస్టీలకు 50 శాతానికి తగ్గకుండా రిజర్వేషన్లు కల్పించాలని, పూర్తిగా షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధిలోకి వచ్చే సంబంధిత ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలకు వంద శాతం ఎస్టీ రిజర్వేషన్లు వర్తింపజేయాలని సూచించారు. ఎస్టీ రిజర్వేషన్ల ప్రాధాన్యతను నిర్ణయించేటప్పుడు ఆయా గ్రామ పంచాయతీల మొత్తం జనాభాలో ఎస్టీ జనాభా శాతాన్ని సంబంధిత నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.

### కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలి

రిజర్వేషన్ల తయారీలో స్థానిక ఒత్తిళ్లు, సిఫార్సులకు తావులేకుండా నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. రిజర్వేషన్ల ముసాయిదాను కింది స్థాయి అధికారులు సిద్ధం చేసిన తర్వాత జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో పలుమార్లు క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లో ఎస్ టి, ఎస్ సి, బి సి రిజర్వేషన్లకు సంబంధించిన గణాంకాలను పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ), సహాయ గణాంక అధికారులు (ఏఎస్ఓలు), జాయింట్ కలెక్టర్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలు, గ్రామీణ పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించిన డేటాను విభాగాల వారీగా పరిశీలించి ఎలాంటి తేడాలు లేకుండా ధ్రువీకరించా లన్నారు. మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ల ప్రక్రియను సాయంత్రం 4 గంటల్లోగా పూర్తి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, డీఎల్‌పీవోలు, ఏఎస్ఓలు మండలాల వారీగా పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం జాయింట్ కలెక్టర్, సంబంధిత శాఖాధిపతులు రెండో దశ పరిశీలన చేపట్టి రాత్రి 7 గంటల్లోగా ప్రక్రియను ఖరారు చేయాలని సూచించారు.

### గెజిట్ ప్రచురణకు నిర్ణీత గడువు

వార్డులు, స్థానాల వారీగా రిజర్వేషన్ల కసరత్తును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి జిల్లా గెజిట్‌లో ప్రచురించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. గెజిట్ కాపీలను క్రోడీకరించి రాత్రి 9 గంటల్లోగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎన్నికల సంసిద్ధత నివేదికను కూడా నిర్దేశిత సమయంలోగా అందజేసేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే మండలాల వారీగా అవసరమైన ఎన్నికల సిబ్బంది వివరాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు (ఎస్ఎస్టీ) తదితర ఎన్నికల బృందాల నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను సాయంత్రం 7 గంటల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు.

### ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లు సిద్ధం

ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పింక్, వైట్ బ్యాలెట్ పేపర్లు, చెరిగిపోని సిరా, గ్రీన్ పేపర్ సీల్స్, సంబంధిత ఫారాలు తదితర సామగ్రి లభ్యతను పరిశీలించా లని ఉన్నతాధికారులు సూచించారు. అదనపు బ్యాలెట్ బాక్సులు అవసరమైతే వెంటనే ఇండెంట్ సమర్పించాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మౌలిక వసతుల కల్పన, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు, పోలీసు శాఖతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలను సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, రవాణా, సిబ్బంది శిక్షణ, ప్రయాణ మరియు ఇతర భత్యాల ఏర్పాట్లపై మైక్రో ప్లానింగ్ సిద్ధం చేయాలని సూచించారు.ఎన్నికల విధులకు కేటాయించిన ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందిని అనవసరంగా ఇతర శాఖల పనులకు మళ్లించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని, దాని అమలుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా అలసత్వానికి తావులేకుండా అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ స్పష్టం చేశారు. రిజర్వేషన్ల ఖరారు నుంచి ఎన్నికల నిర్వహణ వరకు ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైడియా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, అమలాపురం కొత్తపేట ఆర్డీవోలు కే సరళ దేవి జి వి వి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారిని శాంతి కుమారి, అమలాపురం మమ్మిడివరం రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్లు ఎం నిర్మల్ కుమార్ రామరాజు ఆర్ఆర్ రాజు, ఎన్నికలు విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరటితోటల పెంపకం ను ప్రోత్సహించాలి.



**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** పెరటితోటల పెంపకంతో ఆరోగ్య వంతమైన కూరగాయలను పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ఎలియాజర్ సిబ్బందికి సూచించారు. శంఖవరంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతీ రైతు పెరటి తోట వేసుకునే విధంగా రైతులకు దీని ప్రాముఖ్యత గూర్చి వివరించాలని తెలిపారు. వివిధ రకాల నమూనాలు, ఘన,ద్రవ జీవామృతాల ప్రాధాన్యత, బయోచార్ తయారీ మరియు ప్రాధాన్యత గూర్చి రైతులకు వివరించి, వారు పాటించే విధంగా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారి పి గాంధీ, ఏ ఈ ఓ శ్రీనివాస్, వ్యవసాయ ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ ఎం టి రామరాజు, భ్రమరాంబ, సిబ్బంది పాల్గొంటూ.ద

## మండపం గ్రామం లో పోలింగ్ స్టేషన్ సందర్శించిన అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు.....






**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మండపం గ్రామంలో రానున్న ఎలక్షన్ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల ప్రకారం పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ బి జి తిలక్ మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు పర్యవేక్షణలో అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు తన టీం తో శంకవరం మండలం లోని హైపర్ సెన్సిటివ్ గ్రామం అయిన మండపం గ్రామాన్ని సందర్శించి హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను మరియు లొకేషన్స్ ను సందర్శించి అక్కడ ఎలక్షన్ ప్రశాంతంగా జరగడానికి ఎటువంటి గొడవలు జరగకుండా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఎలక్షన్ సజావుగా జరిగే విధంగా తగు సూచనలు సంబంధిత సచివాలయం సిబ్బందికి మరియు రెవెన్యూ సిబ్బందికి పోలీసు తగు సూచనలు చేసినారు.

## కాకినాడ రూరల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ.35 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్ పెన్ పవర్ అక్టోబర్ 13:** కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి సుమారు రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గత రెండేళ్లలో నియోజకవర్గంలో సుమారు రూ.1,150 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది వార్డుల్లో సుమారు రూ.68 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే వైసీపీ నాయకులు కోర్టుల ద్వారా అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగించడం సరికాదని విమర్శించారు. ముఖ్యంగా సర్పవరం క్రికెట్ స్టేడియం పనులను అడ్డుకోవడం తగదని, ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకం కలిగించే విధానాలను మానుకోవాలని సూచించారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిల్లి అనంతలక్ష్మి, పెంకే శ్రీనివాస్ బాబా,రంభాల వెంకటేశ్వరరావు,చప్పిడి వెంకటేశ్వరరావు,పితాని లీల,బోళ్ల కృష్ణమోహన్,మాసుమెను మంగ గంగయ్య, శిరంగు శ్రీనివాస్, తాటికాయల బుజ్జి,వెలిశెట్టి రాజేష్, మోహన్,చంటిబాబు, నూకల నారాయణరావు,నాగు,ఇంటి బుజ్జి, కాల శ్రీను,అడబాల రత్నప్రసాద్, గాయత్రి, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో వింత రాజకీయాలు.. కండువాలు మారితే టికెట్లు ఖరారా?

- వాణ్ని ఇటు వేసుకో.. వీడ్ని అటు వేసుకో!
- రిజర్వేషన్లకు అనుగుణంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు!
- కూటమి పొత్తుల్లో సీట్ల సర్దుబాటు.. ఆశావహుల్లో ఉత్కంఠ!
- నిన్నటి వరకు ప్రత్యర్థులు.. రేపు ఒకే వేదికపై కనిపిస్తారా?
- పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు మొండిచేయి తప్పదా?
- నామినేషన్ల చివరి క్షణం వరకు రాజకీయ చదరంగం!
- పెన్ పవర్ ప్రత్యేక రాజకీయ విశ్లేషణ

**సూపర్ లీడ్:**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ సిద్ధాంతాల కంటే సీట్లు.. విధేయత కంటే గెలుపు అవకాశాలు.. పార్టీ కండువాల కంటే రిజర్వేషన్ల లెక్కలే కీలకంగా మారుతున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది! నిన్నటి వరకు ఒక పార్టీ జెండా మోసిన నాయకుడు రేపు మరో పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగే పరిస్థితులు ఏర్పడతాయా.. ఈ రాజకీయ సర్దుబాట్లలో అసలు కార్యకర్తల భవిష్యత్తు ఏమిటన్న ప్రశ్నలు ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

### 1. స్థానిక సమరానికి రంగం సిద్ధం.. మొదలైన రాజకీయ లెక్కలు!

**పెన్ పవర్ బ్యూరో కాకినాడ, అక్టోబర్ 13 :**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. గ్రామ పంచాయతీల నుంచి మండల, జిల్లా పరిషత్‌ల వరకు, మున్సిపాలిటీల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ల వరకు రాజకీయ సమీకరణాలు కొత్త రూపు సంతరించుకుంటున్నాయి. ప్రధాన పార్టీల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఇప్పటికే తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు.అక్టోబర్ 12న ప్రభుత్వం 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ పదవులకు, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేయడంతో ఆశావహుల రాజకీయ వ్యూహాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.అధికార తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కీలక దశకు చేరుకుంది. ఏ స్థానాన్ని ఏ పార్టీకి కేటాయిస్తారు? స్థానికంగా బలమైన నాయకుడికి అవకాశం ఇస్తారా? లేక పొత్తుల ఒప్పందానికే ప్రాధాన్యమిస్తారా? అనే ప్రశ్నలు కూటమి శ్రేణుల్లో చర్చనీయాంశమవుతున్నాయి.

ఎన్నికల నోటిఫికేషన్, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ముందుకు సాగేకొద్దీ ఈ రాజకీయ సమీకరణాలు మరింత స్పష్టమయ్యే అవకాశముంది.

### 2. వాణ్ని ఇటు వేసుకో.. వీడ్ని అటు వేసుకో!

రాజకీయాల్లో పార్టీ మారడం కొత్తేమీ కాదు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు, రిజర్వేషన్లు, అభ్యర్థుల గెలుపు అవకాశాల ఆధారంగా జరిగే పార్టీ మార్పులు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటాయి.ఉదాహరణకు ఒక మండలంలో స్థానికంగా బలమైన తెలుగుదేశం నాయకుడు ఎంపీటీసీ లేదా జెడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్నాడనుకుందాం. పొత్తుల సర్దుబాటులో ఆ స్థానం జనసేనకు కేటాయిస్తే పరిస్థితి ఏమిటి? ఆ నాయకుడు పోటీ నుంచి తప్పుకుంటాడా? లేక జనసేనలో చేరి తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకుంటాడా?అలాగే జనసేనకు చెందిన ఆశావహుడు ఉన్న స్థానం బీజేపీకి కేటాయిస్తే అక్కడ ఎలాంటి వ్యూహాలు అమలవుతాయి?ఇలాంటి సందర్భాల్లో పార్టీల మధ్య పరస్పర అంగీకారంతో నాయకులను సర్దుబాటు చేసే ప్రతిపాదనలు తెరపైకి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే ఇటువంటి పార్టీ మార్పులు ఇప్పటికే ఖరారయ్యాయని చెప్పడానికి ఆధారాలు అవసరం. ప్రస్తుతం ఇవి సీట్ల సర్దుబాటు నేపథ్యంలో పరిశీలనకు వస్తున్న రాజకీయ అవకాశాలుగానే చూడాలి.

### 3. రిజర్వేషన్ల దెబ్బకు ఆశావహుల ఆశలు తారుమారు!

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు కేటాయించే స్థానాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది.ఒక స్థానంలో ఏళ్లుగా రాజకీయ పునాదులు నిర్మించుకున్న నాయకుడికి, ఆ స్థానం రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అర్హత లేకపోవచ్చు. మరోవైపు ఇప్పటివరకు పోటీ గురించి ఆలోచించని వ్యక్తికి రిజర్వేషన్ అనుకూలిస్తే రాజకీయ అవకాశం లభించవచ్చు.ఈ పరిస్థితుల్లో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకత్వం తమకు అనుకూలమైన అభ్యర్థుల కోసం అన్వేషించే అవకాశముంది.రిజర్వేషన్లకు అనుగుణంగా అర్హులైన కుటుంబ సభ్యులు, స్థానికంగా గుర్తింపు ఉన్న మహిళలు, ఇతర సామాజిక వర్గాల నాయకులను ప్రోత్సహించే ప్రయత్నాలు కూడా రాజకీయాల్లో కనిపిస్తుంటాయి.

అయితే పార్టీ కండువా మార్చుకున్నంత మాత్రాన రిజర్వుడ్ స్థానంలో పోటీ చేసే చట్టపరమైన అర్హత లభించదు. సంబంధిత రిజర్వేషన్, అభ్యర్థి అర్హతలు, ఎన్నికల నిబంధనల ప్రకారమే నామినేషన్ ఆమోదం పొందాలి.

### 4. మూడు పార్టీల పొత్తు.. ఒక్క టికెట్ కోసం ముగ్గురి పోటీ!

తెలుగుదేశం, జనసేన, బీజేపీ మధ్య రాజకీయ పొత్తు రాష్ట్రస్థాయిలో కొనసాగుతున్నప్పటికీ స్థానికంగా మూడు పార్టీలకు వేర్వేరు నాయకత్వాలు, కార్యకర్తలు, రాజకీయ ఆశలు ఉన్నాయి.

సార్వత్రిక ఎన్నికల్లో ఒక పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేసిన నాయకులు ఇప్పుడు తమకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం దక్కాలని కోరుకోవడం సహజం.అయితే ఒకే వార్డు లేదా స్థానంపై మూడు పార్టీల నుంచి ఆశావహులు ముందుకు వస్తే అభ్యర్థి ఎంపిక అంత సులభం కాదు.స్థానికంగా ఎవరి బలం ఎంత? గత ఎన్నికల్లో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లు ఎన్ని? వ్యక్తిగత ప్రజాభిమానం ఎవరికి ఉంది? సామాజిక సమీకరణాలు ఎవరికి అనుకూలంగా ఉన్నాయి? వంటి అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది.

ఈ నేపథ్యంలో కూటమి రాష్ట్ర నాయకత్వం తీసుకునే నిర్ణయాలు స్థానిక నాయకుల రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపనున్నాయి. సీట్ల పంపకంలో ఒక పార్టీకి ప్రాధాన్యం లభించి, మరో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోతే అసంతృప్తి వ్యక్తమయ్యే అవకాశాన్ని కొట్టిపారేయలేం.

### 5. కండువా మార్చితే టికెట్ వస్తుందా.. విధేయతకు విలువెక్కడ?

ఎన్నికల సమయంలో నాయకులు పార్టీలు మారడం రాజకీయంగా సాధారణ పరిణామమే అయినప్పటికీ, ఆ మార్పు వెనుక ఉన్న ఉద్దేశమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది.పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో చేరుతున్నారా? ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వస్తున్నారా? లేక టికెట్ సాధించడమే ప్రధాన ఉద్దేశమా? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపైనే ఉంది.

ఒక నాయకుడు సంవత్సరాల తరబడి ప్రత్యర్థి పార్టీని విమర్శించి, ఎన్నికల ముందు అదే పార్టీలో చేరి అభ్యర్థిత్వం పొందితే కార్యకర్తలు దాన్ని ఎలా స్వీకరిస్తారు?

అంతకాలం పార్టీ జెండాను మోసిన నాయకుడిని కాదని కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ ఇస్తే పాత కార్యకర్తల్లో నిరాశ ఏర్పడే అవకాశం ఉంది.గెలుపు అవకాశాలే అభ్యర్థి ఎంపికకు ఏకైక కొలమానమైతే పార్టీ విధేయత, సేవా కార్యక్రమాలు, స్థానిక ప్రజలతో అనుబంధం వంటి అంశాలకు ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉంది.అయితే మరోవైపు బలమైన అభ్యర్థులను పార్టీలోకి ఆహ్వానించడం ఎన్నికల వ్యూహంలో భాగమని రాజకీయ నాయకత్వాలు సమర్థించుకోవచ్చు. ఈ రెండు అంశాల మధ్య సమతుల్యత సాధించడమే అసలు సవాలు.

### 6. మహిళా రిజర్వేషన్లతో కొత్త రాజకీయ ముఖచిత్రం!

ఈసారి మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ పదవుల రిజర్వేషన్లు మహిళా నాయకత్వానికి కొత్త అవకాశాలను తెరిచాయి.

విశాఖపట్నం, గుంటూరు, విజయనగరం, శ్రీకాకుళం, కడప కార్పొరేషన్ల మేయర్ పదవులు జనరల్ మహిళల కేటగిరీకి కేటాయించబడ్డాయి. కాకినాడ, మచిలీపట్నం మేయర్ పదవులు బీసీ మహిళలకు కేటాయించబడ్డాయి.ఈ నేపథ్యంలో మహిళా నాయకుల రాజకీయ అనుభవం, స్థానిక ప్రజల్లో గుర్తింపు, పార్టీ కార్యకలాపాల్లో పాత్ర వంటి అంశాలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఉంది.అయితే రిజర్వేషన్లను కేవలం కుటుంబ రాజకీయాలకు అనుకూలంగా ఉపయోగించుకుంటారా? లేక స్వతంత్ర నాయకత్వ లక్షణాలున్న మహిళలకు అవకాశం కల్పిస్తారా? అన్నది పరిశీలించాల్సిన అంశం.మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం. ఆ అవకాశాన్ని నిజమైన నాయకత్వ వికాసానికి ఉపయోగించకుండా పేరుకు మాత్రమే అభ్యర్థులను నిలబెట్టి, నిర్ణయాధికారాన్ని ఇతరులు నిర్వహించే పరిస్థితులు ఏర్పడితే రిజర్వేషన్ల అసలు లక్ష్యం దెబ్బతింటుంది.

### 7. బీసీ ప్రాతినిధ్యం.. రాజకీయ హామీలకు పరీక్ష!

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పటికే రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

సుప్రీంకోర్టు పరిణామాల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సవరించిన నిర్ణయాలను తీసుకుంది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫార్సుల నేపథ్యంలో స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్లను నిర్ణయించే ప్రక్రియ చేపట్టింది.

మరోవైపు అధికార కూటమి తరపున బీసీలకు 40 శాతం వరకు టికెట్లు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.అయితే ఇక్కడ ఒక కీలకమైన వ్యత్యాసం ఉంది. చట్టబద్ధంగా రిజర్వ్ చేసిన స్థానాల శాతం ఒకటి కాగా, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా బీసీ అభ్యర్థులకు కేటాయించే టికెట్ల శాతం మరొకటి.పార్టీ పరంగా బీసీలకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం రాజకీయ నిర్ణయం. దాని అమలు అభ్యర్థుల తుది జాబితాలోనే స్పష్టమవుతుంది.

ఈ నేపథ్యంలో బీసీ నాయకులకు నిజంగా ఎంత ప్రాతినిధ్యం లభిస్తుంది? స్థానికంగా పనిచేసిన వారికి అవకాశం దక్కుతుందా? అనే అంశాలు ఎన్నికల సమయంలో ప్రధాన చర్చకు వచ్చే అవకాశముంది.

### 8. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరిగేనా?

ఎన్నికల సమయంలో నాయకుల విజయాల వెనుక కనిపించని శక్తి కార్యకర్తలే.

గ్రామాల్లో పార్టీ జెండాలు కట్టడం నుంచి ఇంటింటికీ ప్రచారం నిర్వహించడం వరకు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం నుంచి ప్రజా సమస్యలపై ఆందోళనలు చేపట్టడం వరకు కార్యకర్తల పాత్ర ఎంతో కీలకం.అధికారం లేని సమయంలోనూ పార్టీకి అండగా నిలబడిన వారు, రాజకీయ ఒత్తిళ్ల మధ్య పనిచేసిన వారు స్థానిక ఎన్నికల్లో తమకు అవకాశం వస్తుందని ఆశించడం సహజం. కానీ ఎన్నికల సమయంలో అకస్మాత్తుగా పార్టీలో చేరిన నాయకుడికి టికెట్ ఇస్తే ఇంతకాలం కష్టపడిన కార్యకర్తల మనోభావాలు ఎలా ఉంటాయి?

**ఇదే ఇప్పుడు రాజకీయ పార్టీల ముందున్న ప్రధాన ప్రశ్న.**

టికెట్ కేటాయింపు కేవలం ఎన్నికల్లో గెలిచే సామర్థ్యాన్ని బట్టి కాకుండా పార్టీ సేవ, ప్రజల్లో విశ్వసనీయత, స్థానిక సమస్యలపై అవగాహన, నాయకత్వ లక్షణాలను కూడా పరిగణనలోకి తీసుకుని జరగాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పాత కార్యకర్తలను విస్మరించి కొత్త సమీకరణాలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తే ఆ నిర్ణయాల ప్రభావం ఎన్నికల ప్రచారంలో కనిపించవచ్చు.

### 9. నామినేషన్ల వరకు రాజకీయ చదరంగం.. రెబల్స్ బెడద తప్పదా?

స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన తర్వాత అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.నామినేషన్ల గడువు సమీపించేకొద్దీ రాజకీయ ఒత్తిళ్లు, మధ్యవర్తిత్వాలు, రాజీ ప్రయత్నాలు పెరిగే పరిస్థితులు ఉంటాయి. తమకు టికెట్ దక్కదని భావించే ఆశావహులు మరో పార్టీని ఆశ్రయించవచ్చు. కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగే ఆలోచన చేయవచ్చు. మరికొందరు పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయవచ్చు.ఇలాంటి సందర్భాల్లో అధికార కూటమితో పాటు ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు కూడా కీలకంగా మారనున్నాయి.కూటమిలో టికెట్ దక్కని నాయకుల అసంతృప్తిని ప్రతిపక్షం రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తుందా? లేక స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య పెరుగుతుందా? అనేది అభ్యర్థుల తుది జాబితా తర్వాతే స్పష్టమవుతుంది.ముఖ్యంగా ఒకే ప్రాంతంలో వ్యక్తిగత ప్రాబల్యం ఉన్న నాయకులు పరస్పరం పోటీకి దిగితే పార్టీ ఓట్ల విభజన జరిగే అవకాశముంది.అందుకే నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే వరకు ఎవరు అసలైన అభ్యర్థి? ఎవరు తిరుగుబాటు అభ్యర్థి? ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారు? అనే ఉత్కంఠ కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

### 10. కండువాల రాజకీయాలకు ప్రజలే సమాధానం చెప్పాలి!

స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీల బలాబలాలను తేల్చే పోటీ మాత్రమే కాదు. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రజల రోజువారీ సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రజాస్వామ్య ప్రక్రియ.గ్రామంలో తాగునీరు అందుతుందా? రహదారులు బాగున్నాయా? పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉందా? వీధి దీపాలు వెలుగుతున్నాయా? ప్రజల ఫిర్యాదులకు స్థానిక నాయకులు స్పందిస్తున్నారా? వంటి ప్రశ్నలే నిజానికి ఈ ఎన్నికల ప్రధాన ఎజెండాగా నిలవాలి.కానీ ఎన్నికల చర్చ మొత్తం ఎవరు ఏ పార్టీలో చేరారు? ఎవరికి టికెట్ ఇచ్చారు? ఎవరి కండువా మారింది? అనే అంశాల చుట్టూనే తిరిగితే స్థానిక ప్రజా సమస్యలు వెనక్కి వెళ్లే ప్రమాదముంది.

రాజకీయ పార్టీలకు గెలుపు ఎంత ముఖ్యమో, ప్రజలకు సమర్థవంతమైన పాలన అంతకంటే ముఖ్యం.

ఎన్నికల ముందు ఒక పార్టీ జెండా పట్టుకుని, టికెట్ కోసం మరో పార్టీ కండువా వేసుకునే రాజకీయాలు ఎంతవరకు ప్రజల విశ్వాసాన్ని పొందుతాయన్నది కూడా ప్రశ్నార్థకమే.

రాజకీయ నాయకులు కండువాలు మార్చుకోవచ్చు. పార్టీలు అభ్యర్థులను మార్చుకోవచ్చు. పొత్తుల కోసం సీట్లను సర్దుబాటు చేసుకోవచ్చు. కానీ చివరకు ఓటు వేసే ప్రజల ముందుకు వెళ్లినప్పుడు తమ రాజకీయ నిర్ణయాలను సమర్థించుకోవాల్సిందే.

మొత్తానికి స్థానిక సమరంలో ఎవరు ఎటు వెళ్తారన్నది ఆసక్తికరమే. కానీ ఎవరు ప్రజల పక్షాన నిలుస్తారు? ఎవరు అభివృద్ధికి బాధ్యత వహిస్తారు? అన్నదే అత్యంత కీలకం. కండువాలు మార్చడం నాయకుల చేతుల్లో ఉండొచ్చు.. రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ఓటు మాత్రం ప్రజల చేతుల్లోనే ఉంటుంది!

# ప్రభుత్వం డీలర్ల సమస్యలను పరిష్కరించాలి



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** రాష్ట్రంలోని 29వేల 500 మంది రేషన్ డీలర్స్ ఎదుర్కొంటున్నా

సమస్యలను పరిష్కారించాలని తహశీల్దారు బి. చినబాబు కు మండలంలోని డీలర్లు వినతి పత్రాన్ని మంగళవారం అందచేసారు. వినతిపత్రం లో కేంద్ర ప్రభుత్వం ఆదేశములు ప్రకారం ప్రవేశపెట్టిన బియ్యం బస్తాలపై క్యూఆర్ స్కాన్ చేసే విధానంను, వికాలాంగులు, వృద్ధుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా నిలుపుదల చేసి, అధునాతన క్యూఆర్ కోడ్ స్కానింగ్ పరిక రాలు డీలర్లకు అందుబాటులోకి తెచ్చిన తర్వాత అమలు చేయవలాని గత ప్రభుత్వం ఎమ్.డి.యు వ్యవస్థను ప్రవేశపెట్టి, సచివాలయం ఒక యూనిట్గా తీసుకొని ఎమ్.డి.యు వాహనాలకు అనుగుణంగా రేషన్ కార్డులను, రేషన్ షాపుల పరిధిలో కాకుండా అశాస్త్రీయంగా మ్యాపింగ్ చేసారన్నారు. అసంబద్ధంగా ఉన్న ఈ మ్యాపింగ్ విధానమును మార్చి రేషన్ షాపు పరిధిలోని డోర్ నెంబర్ల ప్రకారం ఆయా షాపులతో మ్యాపింగ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డులను గ్రామ పంచాయితీని ఒక యూనిట్గానూ, మున్సిపాలిటీ లలో వార్డులను ఒక యూనిట్గానూ కార్పొరేషన్లో డివిజన్ ఒక యూనిట్గానూ తీసుకొని ఆ పరిధిలోని రేషన్ కార్డులను ఆ ఏరియాలో ఉన్న రేషన్ షాపులకు సమానంగా కేటాయించేలాగా రేషనలైజేషన్ చేయాలన్నారు. 1955 ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ఒ పిడిఎస్ కంట్రోలింగ్ యాక్ట్ ప్రకారం ఆథరైజేషన్ కలిగిన రేషన్ డీలర్లు రేషన్ షాప్ వద్ద బియ్యం సరుకులు పంపిణీ చేయవలసి ఉంది. డోర్ డెలివరీ కోసం హాకర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగింది కాగా వృద్ధులు, వికలాంగులు, బెడ్ రిడన్ గా ఉన్న వారి ఇంటి వద్దకే బియ్యం సరుకులు పంపిణీ చేయవలసి నదిగా ప్రభుత్వం ఆదేశించి ఉంది.డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను గౌరవించి ఖర్చుల భారం గా ఉందని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ డోర్ డెలివరీ చేస్తున్నాము. అదనపు సేవలకు గతంలో ఎమ్.డి.యు వాహన దారుల సహాయకులకు ఇచ్చిన విధంగా ప్రభుత్వం వారు ప్రతి డీలరుకు సేవా రుసుము క్రింద నెలకు రు. 5 వేలు ఇవ్వాలని కోరారు. 2019 నుండి నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్తు బిల్లు, షాపు అద్దెలు అనేక రెట్లు పెరిగినందున డీలర్లకు ఇస్తున్న కమీషను కింటాలకు రూ. 200/- రూపాయలు

పెంచాలని కమీషనన్, షాపు నిర్వహణ ఖర్చుల ప్రభుత్వం కేటాయించాలన్నారు. జి.ఓ నెం : 5ను డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డీలర్ చనిపోతే ఖర్చు లకు, పెన్షన్ సౌకర్యం, సంక్షేమ నిధిని ఏర్పాటు ఇన్సూరెన్స్ సౌకర్యందచేస్తూ ఇచ్చిన జి.ఓ. నెం : 5. ఇంత వరకు అమలు చేయనందు వలన వెంటనే అమలు చేయాలన్నారు. సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్ వారు డీలర్ల నుండి ఖాళీ గోనే సంచులు తిరిగి అప్పగించాలని ఆదేసించారని డీలర్లు ఎవరు ఆమోదం వ్యకత్తం చేయనందున రద్దు చేయాలన్నారు. కరోన సమయములో కార్పొరేషన్ ఖాళీ గోనే సంచులు వెనక్కుదఇవ్వమని ప్రతిపాధించగా కార్పొరేషన్ కు సహకరించి కోట్లాది రూపాయిలు విలువగల లక్షలాది గోనే సంచులను కార్పొరేషన్ ఇవ్వడం జరిగిందని ఒకొక్క గోనే సంచికు రూ. 22/- చొప్పున చెల్లిస్తామని సర్క్యులర్ ఇచ్చి తీసుకొన్నారు. కానీ ఆ గోనే సంచులకు రావలసిన కోట్ల రూపాయిలను ఇంతవరకు చెల్లించి ఉండలేదు. కావున కార్పొరేషన్ వద్ద ఉన్న లెక్కల ప్రకారము ఆ బకాయిలను వెంటనే చెల్లించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు కు డీలర్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి ఏడు కొండలు, అరిగెల లక్ష్మణరావు, కొర్లపాటి శ్రీను, కొర్లపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ ఆశయాల సాధనకు ఎమ్మెల్యే నానాజీతో కలిసి పయనిస్తా!

**తూరంగి మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్ వెల్లడి**



**కాకినాడ రూరల్, పెన్ పవర్ అక్టోబర్ 13 :** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)తో కలిసి ముందుకు సాగుతానని తూరంగి గ్రామ మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. ఎలాంటి పదవులు ఆశించకుండా జనసైనికుడిగా పనిచేస్తూ కాకినాడ సిటీ, రూరల్ ప్రాంతాల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సోమవారం కాకినాడలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన బలగం ప్రసన్నకుమార్‌కు పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ పరిణామంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం తూరంగిలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీలో చేరికకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. 2022లోనే జనసేన పార్టీలో చేరాలని ఆహ్వానం అందినప్పటికీ, అప్పటి ఎమ్మెల్యే కన్నబాబుతో ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా పార్టీ మారలేకపోయానని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పంతం నానాజీ ఎంతో మర్యాదపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించడంతో జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. ఇకపై ఎమ్మెల్యే నానాజీ సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, కాకినాడ సిటీ, రూరల్ ప్రాంతాల్లో జనసేన పార్టీ ఓటింగ్‌ను రెండింతలు చేసే లక్ష్యంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తన వల్ల ఎవరికీ నష్టం కలగకూడదనే మనస్తత్వం తనదని, ప్రజలకు మేలు చేసే విధంగా రాజకీయాల్లో ముందుకు సాగుతానని చెప్పారు. ఉప్పాడ తీర ప్రాంతంలో సముద్ర కోత నివారణకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం అభినందనీయమని ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని కొనియాడారు. పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జనసేనను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని బలగం ప్రసన్నకుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జగడం శ్రీహరి, ఆతం వీరభద్రరావు, మలిరెడ్డి ప్రశాంత్, కుంచె బంగారు బాబు, టి. ఈశ్వర్, వేపాడ శ్రీను, ఎం. ప్రసాద్, పూర్ణ, వీరబాబు, శ్రీను, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరులకు ప్రత్యేక రక్షణ కల్పించాలి.

- నియోజకవర్గ ప్రత్యేక అధికారికి ప్రత్తిపాడు అఖిలపక్ష నాయకులు వినతి.



**కిర్లంపూడి/ పత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 13:** పత్తిపాడు నియోజకవర్గంలో పశువుల మాఫియాకు చెందిన వ్యక్తులు పాత్రికేయుడు సిగిరెడ్డి రమేష్‌పై దాడికి పాల్పడటాన్ని అఖిలపక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు సంబంధించిన నిందితులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో నాయకులు పత్తిపాడు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఎ శ్రీనివాసరావు, తహసిల్దార్, ఎం సూర్యప్రభ లకు వినతి పత్రం అందజేశారు.

?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై అసాంఘిక శక్తులు, మాఫియా వర్గాలు దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న ఇలాంటి దాడులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, నియోజకవర్గ పరిధిలోని అసైన్డ్ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, దందాలపై రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు దృష్టి సారించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ రొంగల ఈశ్వరరావు, పిసిసి సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరణాలకోట శ్రీను, జనసేన పార్టీ నాయకులు మోర్తా వీరబాబు తదితర అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యల పరిష్కారానికి కృషి



- జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సమన్వయంతో చర్యలు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 13 :** ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన రెండవ జిల్లాస్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. 12వ పీఆర్సీ అమలు,డీఏ బకాయిల చెల్లింపు, ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ద్వారా మెరుగైన వైద్య సేవలు, కారుణ్య నియామకాలు, పదోన్నతులు, బదిలీలు, సీనియారిటీ, ఇతర ఆర్థిక బకాయిలకు సంబంధించిన అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈహెచ్ఎస్ ద్వారా వైద్య సేవలు పొందడంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత వైద్య పరీక్షల శిబిరాల నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖలో గ్రామ వ్యవసాయ సహాయకుల (వీఏఏ) పదోన్నతులపై స్పష్టత కోరుతూ కమిషనర్‌కు లేఖ రాసినట్లు వెల్లడించారు. సంబంధిత ఉత్తర్వులు అందిన వెంటనే నిబంధనల ప్రకారం పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. వివిధ శాఖల్లో నిలిచిపోయిన డ్రైవర్ల పదోన్నతులు, విలేజ్ సర్వేయర్ల సమస్యలు, కారుణ్య నియామకాల్లో జాప్యం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ బిల్లుల చెల్లింపులు, విద్యాశాఖలో వెండర్ కోడ్ల ఏర్పాటు, ఈహెచ్ఎస్ ప్యాకేజీలు, ఉద్యోగుల సీనియారిటీ, బదిలీలకు సంబంధించిన సమస్యలను రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియపై సూచనలుశాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్ల నమోదు ప్రక్రియపై కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకుని ఓటరు నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులను బల్క్‌గా సేకరించి సమర్పించరాదని, అర్హులైన ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా లేదా తమ విద్యాసంస్థల అధిపతుల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తూ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ఉపాధ్యాయులకు మాత్రమే ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటు హక్కు వర్తిస్తుందని, బోధనేతర సిబ్బందికి ఈ అర్హత వర్తించదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పే నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి వెంకటలక్ష్మి, ఉద్యోగ సంఘాల నాయకులు మూర్తి బాబు, నగేష్, జగన్నాథం, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహనరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీ వాసవి అమ్మవారు



**సామూహిక కుంకుమపూజలు**

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** దేవీ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ని భక్తులు అన్నపూర్ణాదేవి అలమకరణలో దర్శించుకున్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరమగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి ని దర్శించుకున్నారు. వాసవి వైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధి సాయిబాబు, కార్యదర్శి కడించర్ల అర్జునుడు, కోశాధికారి అప్పన దత్తుడు, కన్వీనర్ అప్పన శ్యామ్, ఉత్సవ కమిటి చైర్మన్ గెల్లి సంతోష్ లు భక్తులకు ఎటువంటి



ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసారు.

# రోడ్డు నిర్మాణానికి శుంఖుస్థాపన

- కూటమి ప్రభుత్వం అభివృద్ధి చూసే వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- ఎమ్మెల్యే ఆనందరావు





**అల్లవరం, పెన్ పవర్,అక్టోబర్ 13:** రెండున్నరేళ్ల కూటమి పాలనలో సమగ్ర అభివృద్ధిని చూసి ప్రజలు వైసీపీను వీడి టీడీపీలోకి చేరుతున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం తూర్పులంక గ్రామంలో మంగళవారం పల్లె పండుగ 3.ఓ కార్యక్రమంలో భాగంగా రూ.98 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆనందరావు శుంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామంలోని సుమారు 30 మంది వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నేతృత్వంలోని కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది టీడీపీలో చేరుతున్నారని, రాబోయే రోజుల్లో మరింత మంది టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరు మెచ్చి పార్టీలోకి చేరుతున్నారని, రాబోయే రోజుల్లో వందలాది మంది అల్లవరం మండలంలో టీడీపీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇక మీదట ఏ గ్రామం వెళ్లిన అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతోపాటు ఆ గ్రామంలో అభివృద్ధికి ఆకర్షితులవుతున్నారని, పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నవారిని ఆహ్వానిస్తామన్నారు. గత వైసీపీ పాలనలో విధ్వంసమే జరిగిందని, చివరకు ప్రజలు 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పారని, మళ్లీ ప్రజల్లోకి ఏవిధంగా వెళ్లాలన్న క్రమంలో పరామర్శల వంకతో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఎమ్మెల్యే ఆనందరావు లపై నిరాధార ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశ్చిమల ఏడుకొండలు, దాట్ల గోపీరాజు, కంకిపాటి గోపీ,ఆకుల లక్ష్మణ్ రావు ముత్యాల బాబి, బొక్కా ప్రసాద్, కంకిపాటి వీరబాబు, వేగిరాజు వెంకట రాజు, కంద్రేగుల సత్యనారాయణతోట నర్సింహారావు కైలా శోభనబాబు కొల్లువిస్సుమూర్తి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిట అసిస్టెంట్ ప్రొఫెసర్ కళాభారతి కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 13:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న" బి.వి.వి.ఎల్.కళాభారతి" ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం నుంచి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్. డా.రావి సతీష్ నేతృత్వంలో కళాభారతి సమర్పించిన "థీసిస్ శీర్షిక: " మెరుగైన వోల్టేజ్ గెయిన్ మరియు తగ్గిన పోర్ట్ సంఖ్యలతో కూడిన మల్టీ పోర్ట్ డి.సి -డి.సి కన్వర్టర్ రూపకల్పన మరియు విశ్లేషణ" " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా. కళాభారతి " భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డా.ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా. బి.వి.వి.ఎల్.కళాభారతి" కి అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి.



**-హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్,13:** లబ్ధిదారులకు మంజూరైన ప్రభుత్వ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా అన్నారు. పెద శంకర్లపూడిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం హౌసింగ్ శాఖ డీఈ, ఏఈలతో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభరాజా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గృహ నిర్మాణాల పురోగతి, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిర్మాణాల పూర్తికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా, ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు.

# ప్రత్తిపాడులో సర్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది.

**-అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ. -నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, ఏ శ్రీనివాసరావు వెల్లడి.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 13:** ప్రత్తిపాడు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ తొలిదశకు చేరుకుందని ఈ నెల 16 న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని ప్రత్తిపాడు నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, ఎ శ్రీనివాసరావు తెలిపారు. ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కాకినాడ జిల్లా బి.సి. కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుల అధ్యక్షతన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించచారు. ఈ సందర్భంగా, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్ ప్రక్రియలోని వివిధ దశలను పూర్తి చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందన్నారు. ఈ నెల 16 న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలియజేశారు. సర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వాటి డిజిటలీకరణ తదితర కార్యక్రమాల సమయంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో మొత్తం 19,873 మంది ఓటర్లను గైర్హాజరు, వలస వెళ్లినవారు, మరణించినవారు, ద్వంద్వ నమోదు కేటగిరీ కింద గుర్తించడం జరిగిందన్నారు. ఇటీవల ముఖ్య ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారి సూచనల మేరకు, సదరు ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినట్లు సమావేశంలో తెలియజేశారు. అదేవిధంగా, నో మ్యాపింగ్ మరియు లాజికల్ డిస్క్రెపెన్సీ కేసులకు సంబంధించి ప్రత్తిపాడు నియోజకవర్గంలో 1,148 నోటీసులు జారీ చేయగా, వాటిలో 24 కేసులకు సంబంధించి మాత్రమే ఓటర్లను అనర్హులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ 24 కేసులను కూడా మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు, వాటిపై ఎటువంటి ఆక్షేపణలు లేదా అభ్యంతరాలు అందలేదని తెలియజేశారు. ఇటీవల ముఖ్య ఎన్నికల అధికారి, జారీ చేసిన సూచనల మేరకు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపునకు సంబంధించి సమర్పించే ఫారం--7 దరఖాస్తులపై పరిమితులు విధించబడ్డాయన్నారు. క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల కాలంలో ఒక వ్యక్తి గరిష్ఠంగా 10 ఫారం--7 దరఖాస్తులు మాత్రమే సమర్పించవచ్చని, ఓటర్ల జాబితా నిరంతర నవీకరణ సమయంలో నెలకు గరిష్ఠంగా 5 దరఖాస్తులు మాత్రమే సమర్పించవచ్చని



సమావేశంలో వివరించారు. ఈ నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సహాయ ఓటరు నమోదు అధికారి, ప్రత్తిపాడు తహశీల్దారు, ఎం. సూర్యప్రభ, ప్రత్తిపాడు మండల డిప్యూటీ తహశీల్దారు, పుణ్యవతి, రౌతులపూడి డిప్యూటీ తహశీల్దారు,నరేష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు వి. రమేష్ బాబు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కామేష్, ధరణాల కోట శ్రీను, సింగిలిదేవి సత్తిరాజు, ఎం. వీర బాబు, రొంగల ఈశ్వర రావు, శేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు





పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 13 :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ మంగళవారం పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేట్లపాలెం, హుస్సేన్‌పురం, పనసపాడు గ్రామాలతో పాటు అచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కొప్పవరం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలనుసందర్శించిన ఎస్పీ, అక్కడి మౌలిక సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు, ఓటర్ల రాకపోకలకు అనువైన మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రహరీ గోడలు లేకపోవడాన్ని గుర్తించి, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను నియంత్రించాలని సూచించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించేందుకు,బయటకు వెళ్లేందుకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని,ప్రవేశ ద్వారాలు,నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని బూత్ స్థాయి అధికారులు,స్థానిక పోలీసు అధికారులకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించిన లోటుపాట్లను వెంటనే సరిదిద్ది, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు,ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనువైన పరిస్థితులు కల్పించడంపై పోలీసు శాఖ దృష్టి సారించింది.ఈ పరిశీలనలో ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ,సామర్లకోట ఇన్‌స్పెక్టర్ ఎ.కృష్ణ భగవాన్, బూత్ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు,స్థానిక పోలీసు సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు అలర్ట్.. డిపాజిట్ల వివరాల సేకరణకు తేదీలు ఖరారు

- అక్టోబర్ 14 నుంచి కాకినాడలో దరఖాస్తుల స్వీకరణ
- పెదపూడి, యు. కొత్తపల్లి, తాళ్లరేవు, కిర్లంపూడి మండలాల డిపాజిటర్లకు అవకాశం

**కాకినాడ, అక్టోబర్ 13 పైన్ పవర్:** అగ్రిగోల్డ్ బాధితుల సహాయ నిధి కింద కాకినాడ జిల్లాలోని డిపాజిటర్లు, ఏజెంట్ల నుంచి డిపాజిట్ల వివరాలను సేకరించేందుకు సీఐడీ అధికారులు తేదీలను ప్రకటించారు. ఇందులో భాగంగా పెదపూడి, యు. కొత్తపల్లి, తాళ్లరేవు, కిర్లంపూడి మండలాలకు చెందిన డిపాజిటర్ల నుంచి అక్టోబర్ 14 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.రాజమహేంద్రవరంలోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. డిపాజిటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని జిల్లాలు, మండలాలకు విడతలవారీగా తేదీలు కేటాయిస్తామని తెలిపారు. ఇతర మండలాలకు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. డిపాజిటర్లు తమ మండలానికి కేటాయించిన తేదీల్లో మాత్రమే వచ్చి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

మండలాల వారీగా తేదీలు

అక్టోబర్ 14, 15: పెదపూడి, యు. కొత్తపల్లి మండలాలు.

అక్టోబర్ 16, 17: తాళ్లరేవు, కిర్లంపూడి మండలాలు.దరఖాస్తుల స్వీకరణ కేంద్రం: జిల్లా పోలీస్ కార్యాలయం (పాత కార్యాలయం), భానుగుడి సెంటర్, కాకినాడ.సమయం: ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.తీసుకురావాల్సిన పత్రాలు

దరఖాస్తుదారులు కింది పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు.అసలు అగ్రిగోల్డ్ బాండ్ లేదా రసీదు --- పరిశీలన కోసం మాత్రమే.సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్.ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్ ప్రతులు.బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్.పాస్‌పోర్ట్ సైజు ఫొటో, మొబైల్ నంబర్.డిపాజిటర్ మరణించినట్లయితే మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ లేదా చట్టబద్ధ వారసులకు సంబంధించిన పత్రాలు.

ముఖ్య గమనిక: అసలు అగ్రిగోల్డ్ బాండ్లు, రసీదులను పరిశీలన కోసం మాత్రమే చూపించాలి. వాటిని అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని సీఐడీ అధికారులు స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు సంప్రదించండి 9704341016,9652687724.

## పసుపల్లి లోగడప గడపకు - మీ గన్నవరపు



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:**మండలం పసుపల్లి గ్రామం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు – మీ గన్నవరపు కార్యక్రమంలో గన్నవరపు శ్రీనివాసరావు పి.కె రావు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి జగన్ ప్రభుత్వం లో లబ్ధిదారులరులకు పథకాలు అందాయని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్సార్ సిపి కి అవకాశం కల్పించాలని వివరించారు. అనంతరం కరపత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎం శేట్టి, దేవరపల్లి బాలయోగి , జడ్పిటీసీ బూడిద వరలక్ష్మి,ఎం.పి.పి దొమ్మేటి వెంకటేశ్వరావు, పి.గన్నవరం మండలం అధ్యక్షులు యన్నబత్తుల ఆనంద్, అయినవిల్లి మండలం అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్, కుడుపూడి విద్యసాగర్, గ్రామశాఖ అధ్యక్షులు పిల్లి దంతేశ్వారరావు , బొంతు జోహార్, పేరి శ్రీను, కొర్లపాటి కోటబాబు, విలసిత మంగతాయారు, మట్టపర్తి నాగరరాజు,బొంతు శ్రీను, చిట్టూరి రాధభాయ్, గుమ్మళ్ళ ప్రసాద్, ఉప్పాడ రాజేష్, బుడితి సత్యనారాయణమ్మ,గంటి శ్రీను , మానుకొండ సుమంత్ ,కుడుపూడి సత్తిబాబు , గంటి సత్తిపండు, వడలి క్రిష్ణమూర్తి, చింతపల్లి వెంకటేశ్వరరావు, అందే మూర్తి,మట్టపర్తి యజ్ఞశ్రీ ,బొంతు భాస్కర్, రాయుడు షణ్ముఖ్ , దోమ్మేటి రాంబాబు, బీర సురేష్ ,ర్యాలీ వడయర్, గంటి పండు, నాగబత్తుల శ్రీను, చింతల రవి,మట్టపర్తి బాలాజీ, రాయుడు మీరసాహెబ్ ,దొమ్మేటి రాధ ,పితాని సతీష్, పెచ్చేట్టి రాంబాబు, బొక్క రాంబాబు,దేవరపల్లి గౌతమ్ , చప్పిడి పండు, పిల్లి హనుమంత్ ,దేవరపల్లి రవీంద్ర , బొంతు గణేష్,జనిపల్లి గణేష్ ,కాంద్రేగుల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ఇతర మాదకద్రవ్యాల అవగాహన..

ఈగల్ పల్లెబాట డ్రగ్స్ గురించి మౌనం వద్దు...




**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం, నెల్లిపూడి గ్రామంలో నిర్వహించిన ఈగల్ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈగల్ సిబ్బంది గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే తీవ్ర ప్రభావాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు.డ్రగ్స్ గురించి మౌనం వద్దు సమాచారం ఇవ్వడం మన బాధ్యత అనే సందేశంతో, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేసి సమాచారం అందించాలని కార్మికులకు సూచించారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో ఈగల్ సిబ్బంది సూర్య చక్ర, ధర్మతేజ, ఏ పీ ఓ శ్రీనివాస్ , గ్రామ పెద్దలు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు .

## కాకినాడకు గోదావరి జలాలు.. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

**అమృత్ 2.0 పథకంలో రూ.228 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టు**
**ఏటిమొగలో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన**
**ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 13:** కాకినాడ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతోపాటు, భవిష్యత్తులో పెరిగే జనాభా అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.228 కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపడుతున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా కాకినాడలోని ఏటిమొగలో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ పనులకు మంగళవారం ఎమ్మెల్యే కొండబాబు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.45 కిలోమీటర్ల దూరం నుంచి గోదావరి జలాల సరఫరా

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీటి సరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సక్రమంగా తాగునీరు అందకపోవడం వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించేందుకు సుమారు 45 కిలోమీటర్ల దూరం నుంచి గోదావరి జలాలను పైప్‌లైన్ల ద్వారా నగరానికి తీసుకువచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైన నిధులను వెచ్చించి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

10 లక్షల లీటర్ల సామర్థ్యంతో కొత్త వాటర్ ట్యాంక్ కాకినాడ నగరంలో ప్రస్తుతం ఉన్న 23 వాటర్ ట్యాంకులకు అదనంగా ఏటిమొగలో మరో ట్యాంకును నిర్మించనున్నట్లు కొండబాబు వెల్లడించారు. ఈ కొత్త ట్యాంకు 10 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్నట్లు తెలిపారు.దీనివల్ల నీటి నిల్వ, సరఫరా సామర్థ్యం పెరగడంతోపాటు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలకు అదనంగా తాగునీటిని అందించే అవకాశం ఉంటుందని వివరించారు.నగరంలో ఒక ప్రాంతానికి నీరు సరఫరా చేసే సమయంలో మరో ప్రాంతానికి నీరు అందకపోవడం వంటి సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నీటి సరఫరాలో సమన్వయాన్ని మెరుగుపరచడంతోపాటు, అవసరమైన ప్రాంతాల్లో పైప్‌లైన్లను అభివృద్ధి చేసి అన్ని ప్రాంతాలకు సక్రమంగా తాగునీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న రూ.228 కోట్ల తాగునీటి ప్రాజెక్టు కాకినాడ నగర ప్రజల అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.వెంకట్రావు,ఈఈ కనకారావు,మాచిరాజు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్,ఆడదాడి శివ, అంగాడి దుర్గారావు, మల్లాడి చిన్న, కోనాడ ప్రకాష్,చింతపల్లి తాతారావు, బొడ్డు శివాజీ,చొక్కా గిరి,సీకోటి సింగ్, పంతాడి రాజు,తుమ్మల సునీత, పినపోతు జీవారత్నం,ఓలేటి పాండు, సంఘాని నాగేశ్వరరావు,పినపోతు రాము,పట్టా ధనలక్ష్మి,ఆదం సతీష్, కోపనాతి నాగకుమారి,పాలిక నాని, మేడిశెట్టి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## రామవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** మండలంలో రామవరం గ్రామంలో వైసీపీ గ్రామ అధ్యక్షులు దొడ్డ సూరిబాబు ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం వైసీపీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ చేతుల మీదుగా వివిధ కమిటీలలో నియమించబడిన నాయకులకు కార్యకర్తలకు, ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా తోట శ్రీ రాంజీ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించడంలో ఐడీ కార్డులు ఒక ముఖ్యమైన ప్రతీక అని, వివిధ కమిటీలలో ఐడి కార్డులు కలిగిన ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమాగా రూ.5లక్షలను ఇన్సూరెన్స్ పాలసీ చేయడం జరిగిందని ఇది కార్యకర్తలపట్ల ఎంతో ప్రేమఅనురాగాలతో వెన్నుదన్నుగా ఉండాలని ఉద్దేశంతో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు ఇచ్చే భరోసాగా పేర్కొన్నారు. జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ రామవరం గ్రామంలో కార్యకర్తలు అందరూ కూడా సమిష్టి కృషితో కష్టపడి పనిచేసి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో వైసీపీ జెండాను ఎగరవేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం సీనియర్ నాయకులు తుల్లా రాము, రాష్ట్ర కార్యదర్శి,కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షులు ఒమ్మి రఘురాం, రాష్ట్ర పబ్లిసిటీ విభాగం కార్యదర్శి, రామకుర్తి, జగాలు, కాకినాడ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రావుల స్వామి, కాకినాడ జిల్లా సగర సంగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, కాకినాడ జిల్లా ఐటి విభాగం ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, కాకినాడ జిల్లా బూత్ కమిటీల మెంబర్ రావుల సురేష్ కుమార్, కాకినాడ జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరటూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## 28వ రోజుకు చేరిన విఆర్ఏల నిరసన




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:** మండల కేంద్రమైన ఆలమూరు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం చేస్తున్న నిరవధిక సహాయ నిరాకరణ ఉద్యమం 28వ రోజున మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విఆర్ఎల సంఘం అధ్యక్షులు తాతపూడి ఇస్సాక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన విఆర్ఎ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘ సెక్రటరీ కె.శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిది వెంకటాద్రి, బూరిగ మంగాలక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బిబి, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ చేసిన ప్రతి జనసేన నాయకుడిని,కూటమి నాయకులను గెలిపిస్తాం.





కిర్లంపూడి జనసేన ఆత్మీయ సమావేశంలో తుమ్మలపల్లి రమేష్.

**కిర్లంపూడి, పెన్ పవర్,అక్టోబర్ 13:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి జనసేన నాయకుడితో పాటు, పొత్తులో భాగంగా కూటమి నాయకులను గెలిపించే బాధ్యత తీసుకుంటామని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.మండల కేంద్రమైన కిర్లంపూడి తోట గోపాలకృష్ణ కళ్యాణమండపంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కిర్లంపూడి మండలం జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, జనసైనికులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా కూటమి పార్టీల అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో జనసేన శ్రేణులు పూర్తి సహకారం అందిస్తూ, కూటమి సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

ఈ సందర్భంగా కిర్లంపూడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసైనికులతో తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా సమావేశమై ఆయా గ్రామాల్లో పార్టీ బలం, కూటమి పార్టీల మధ్య సమన్వయం, స్థానిక రాజకీయ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వహణదళ సభ్యులు, సపోర్టింగ్ సభ్యులు పాల్గొని సమావేశానికి తమ సూచనలు, సలహాలు అందించారు.మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యులు మేబోబోయిన శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు,సపోర్టింగ్ టీం సభ్యులు మండపాక శివ, స్థానిక సంస్థల కోఆర్డినేషన్ కమిటీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు గవర సుధాకర్, చల్లా రాజ్యలక్ష్మి,ఐటీ కో ఆర్డినేటర్ అరినే రాజేష్,జనసేన పార్టీ నాయకులు చదలవాడ బాబి, దాడి చినబుజ్జి,జోకా శ్రీను, గోకేడ రాజా, అసెంబ్లీ నియోజకవర్గ నిర్వహణదళ్ సభ్యులు మాదారపు వీరబాబు,కురుమల్ల నాగేశ్వరరావు, వేణుమ్ రాంబాబు, వాసిరెడ్డి శ్రీను,అరినే అంబికా,మహిపాలా గణేష్,మేడిబోయిన గంగాధర్,నాగబోయిన శివ, ఎల్ వి వి సత్యనారాయణ, పాఠంశెట్టి రమేష్, ఎలుబండి శివ, బాబీ,కుంచె రాజు, తుంగపల్లి గోవింద్, కాయల మణికంఠ,మడుగుల బాబ్జి, గోకేడ ప్రసాద్,బోండా నంది బాబు, చిక్కాల భగవాన్, అంకం ఓం, ఆకుల నవీన్,అంకం వీరబాబు,పప్పల సతీష్,జువ్వల సీను,మండలంలోని పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తహసీల్దార్ కందుల కుశరాజుకు వినతి పత్రం అందించిన రేషన్ డీలర్లు**




**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:** రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొత్తగా తీసుకొచ్చిన క్యూఆర్ కోడ్ విధానాన్ని రద్దు చేయాలని డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎస్ గోపాలకృష్ణ, కె జయరాజు, కె శివకుమార్ ఆధ్వర్యంలో వారంతా తహసీల్దార్ కందుల కుశరాజుకు ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా రేషన్ డీలర్ల కమిషన్‌ను ప్రస్తుతమున్న కిలోకు రూ.1 నుంచి రూ.3కు పెంచాలని వారు కోరారు. క్యూఆర్ కోడ్ విధానంతో డీలర్లపై ఆర్థిక, పనిభారం పెరిగి రేషన్ పంపిణీ ఆలస్యమవుతోందన్నారు. ముఖ్యంగా ఈ విధానం వల్ల మహిళా డీలర్లు పడుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని రేషన్ షాపులకు సివిల్ కేసుల కారణంగా బియ్యం సరఫరా నిలిచిపోవడం, నామినీలకు సంబంధించిన ఆథరైజేషన్లు పెండింగ్‌లో ఉండటం వంటి సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. వీటితో పాటు రేషన్ షాపులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. హెల్త్ కార్డుల స్థానంలో ఇ ఎస్ ఐ సౌకర్యంతో కూడిన వైద్య సదుపాయం కల్పించాలని, నెల, నెలా గౌరవ వేతనం అందజేయాలని కోరారు.

## కాకినాడ జిల్లా డ్వామా ప్రాజెక్టు అధికారిగా ఆర్. విజయరాజు బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 13 :** కాకినాడ జిల్లా డ్వామా (జిల్లా నీటి యాజమాన్య సంస్థ) ప్రాజెక్టు అధికారిగా ఆర్. విజయరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన తూర్పుగోదావరి జిల్లా డ్వామా కార్యాలయంలో విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా ప్రాజెక్టు అధికారిగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విజయరాజు కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# విభిన్న ప్రతిభావంతులకు 24 ప్రభుత్వ ఉద్యోగాలు





- ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్

**కాకినాడ, అక్టోబర్ 13 ,పెన్ పవర్:** విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి ఉపాధి అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ క్రమంలో 2025--26 సంవత్సరానికి సంబంధించి విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎంపికైన 24 మంది అభ్యర్థులకు మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామక ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ఎంపిక కమిటీ పరిధిలో నాల్గవ తరగతి, పరిపాలనా విభాగానికి సంబంధించి 11 పోస్టులు, ఇతర కేటగిరీల్లో 13 పోస్టులు కలిపి మొత్తం 24 ఉద్యోగాలకు నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు.

ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమకు కేటాయించిన శాఖల్లో అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వైకల్య విభాగాల వారీగా ఎంపికైన అభ్యర్థులు:అంధత్వం ఉన్నవారు -- 7 మందివినికిడి, మాట సంబంధిత వైకల్యం ఉన్నవారు -- 12 మంది
శారీరక వైకల్యం ఉన్నవారు -- 2 మంది
మానసిక వైకల్యం ఉన్నవారు -- 3 మంది
మొత్తం 24 మంది అభ్యర్థులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు కేటాయించినట్లు కలెక్టర్ వివరించారు.2025--26 సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామక ప్రక్రియ మంగళవారంతో ముగిసినట్లు విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎ.వై. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరంలో 2.02 కోట్ల తో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన....

- సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ...
- ఎమ్మెల్యేకు కూటమి శ్రేణులతో ఘన కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పర్వత సురేష్...





**శంఖవరం పెన్ పవర్ అక్టోబర్ 13:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలంలో రూ.2.02 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా డీఎంఎఫ్ నిధులు రూ.1.39 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు, మండల పరిషత్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా రూ.63 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు పర్వత సురేష్ కూటమి శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు ఈగల దేవుళ్లు, నాయకులు బద్ది రామారావు, పోలం చిన్నా, గాబు కృష్ణమూర్తి, బొమ్మిడి సత్తిబాబు, బొర్రా వాసు, పాకల ప్రసాద్, కంచిబోయిన శ్రీనుతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** జగ్గంపేట దేవీ సెంటర్ లో వెలసిన శ్రీ లలితా భువనేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు మూడవ రోజు మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి జగ్గంపేటకు చెందిన చంటి పిల్లల డాక్టర్ కొండపల్లి రామ్మూర్తి, శ్రీదేవి దంపతులు చీర బహుకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ పురోహితులు మామిళ్ళపల్లి రామకృష్ణ, మామిళ్ళపల్లి అయ్యప్ప శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అలాగే చెరువు గట్టుపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో, జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల్లో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## ప్రత్తిపాడు మండలంలో సామ్-మామ్ కార్యక్రమంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,అక్టోబర్,13:** మండలంలోని ధర్మవరం, రాచపల్లి, ప్రత్తిపాడు స్వర్ణ గ్రామం-3 లో సామ్-మామ్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్య పరీక్షలు చేపట్టారు. అదేవిధంగా గ్రామ సచివాలయాల్లో చిన్నారులకు ఆధార్ నమోదు, ఆధార్ సంబంధిత సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చక్రవేణి, వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త..

## కాకినాడలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా!

- పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ నియామకాలు
- జాబ్ మేళా గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 13 :**నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 16న కాకినాడలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.కాకినాడ సిటీ నియోజకవర్గంలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ జాబ్ మేళా జరగనుందని వెల్లడించారు. జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికను మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు అక్టోబర్ 16న ఉదయం 9 గంటలకల్లా జాబ్ మేళా ప్రాంగణానికి చేరుకోవాలని సూచించారు. పదో తరగతి నుంచి పీజీ వరకు అభ్యర్థులకు అవకాశం.ఈ మెగా జాబ్ మేళాలో పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ, ఏదైనా డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనేందుకు అర్హులని అధికారులు తెలిపారు.వివిధ విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అవసరమైన పత్రాలతో జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను పరిశీలించుకోవాలని సూచించారు.ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలి.జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులు ముందుగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిక వెబ్‌సైట్ ఫ్త్రజూం://ఞఖఅజూబఅఋఎ.ఖజూ.ఫ్రశీజ.ఱఅ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మరిన్ని వివరాల కోసం కింది ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు:

- 8341648470
- 9966291339
- 9949981675

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసు, జిల్లా నైపుణ్య అధికారి ఎస్.గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కిర్లంపూడి కోర్టు కానిస్టేబుల్

- అనారోగ్యంతో నడవలేని వీఆర్వోకు అండగా నిలిచిన రాజాబాబు.
- అభినందించిన కిర్లంపూడి ఎస్సై,జి సతీష్, తోటి సిబ్బంది.





**కిర్లంపూడి,పెన్ పవర్, అక్టోబర్, 13:**విధి నిర్వహణలోనే కాకుండా మానవత్వాన్ని చాటడంలోనూ ముందుంటానని కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజాబాబు నిరూపించారు. ప్రత్తిపాడు కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు వచ్చిన ఒక వీఆర్వో అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన రాజాబాబు వెంటనే స్పందించారు. వీఆర్వోను చేతులపై ఎత్తుకుని వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి కోర్టులోకి తీసుకెళ్లారు. తోటి మనిషి ఇబ్బందిని గుర్తించి, విధి నిర్వహణకు మించి సాయం అందించిన రాజాబాబు తనలోని సేవాభావాన్ని చాటుకున్నారు. ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన రాజాబాబును పలువురి ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా కిర్లంపూడి ఎస్సై జి. సతీష్, తోపాటు పలువురు సిబ్బంది రాజాబాబును అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి.

**-ఏలేశ్వరం వైసిపి నాయకులతో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు.**



**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్,13:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా వైసీపీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కలిసి పని చేయాలని ఏలేశ్వరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యాకర్తలకు ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసంలో ఏలేశ్వరం మున్సిపాలిటీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మంగళవారం కీలక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు కావడంతో, రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు నాయకులంతా ముద్రగడ నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబుతో ఏలేశ్వరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.ఈ భేటీలో ఏలేశ్వరం మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఆధారంగా బలమైన అభ్యర్థుల ఎంపిక, రాబోయే ఎన్నికల వ్యూహాలు, వైయస్సార్సీపీ విజయం కోసం వార్డు స్థాయిలో కార్యకర్తలను సమాయత్తం చేసే విధానాలపై ముద్రగడ గిరిబాబు ఏలేశ్వరం వైసీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మున్సిపాలిటీకి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని గిరిబాబుకు హామీ ఇచ్చారు. సమావేశంలో వైసీపీ నాయకులు బదిరెడ్డి గోవిందు, శిగడం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్య కుమార్, పైలా అబ్బు, సిరిపురపు రాజేష్, డి రామకృష్ణ,సుంకర రాజబాబు,రాచర్ల రమేష్ పేకల జాను,పైలా విజయ్ కుమార్, అలమండ నాగేంద్ర కుమార్, కోరాడ ప్రసాద్, బీశెట్టి రాజా, డి సురేష్ కుమార్,డి రాజా, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదశంకర్లపూడి--వంతాడ రోడ్డులో ఏలేరు కాలువపై నూతన వంతెన ప్రారంభం.

**-కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి.**

**-వంతెన ప్రారంభోత్సవంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభరాజా.**





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్, 13**:కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా అన్నారు. ప్రత్తిపాడు మండలం, పెదశంకర్లపూడి--వంతాడ రోడ్డులో ఏలేరు కాలువపై రూ.2 కోట్ల మినరల్ డెవలప్‌మెంట్ నిధులతో నిర్మించిన నూతన వంతెనను వరుపుల సత్యప్రభరాజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభరాజా మాట్లాడుతూ ఈ వంతెన అందుబాటులోకి రావడంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయన్నారు.ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత చేకూరుతుందని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జెడ్పీ చైర్మన్ రేసులో కప్పల సునీల్ కుమార్

**రామచంద్రాపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు**

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ తొలి చైర్మన్ రేసులో రామచంద్రాపురం 13వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ ఉన్నారు. ఇప్పటి వరకు ఈ పదవి జనరల్ కు కేటాయిస్తారని భావించి చాలామంది కూటమి పార్టీలకు చెందిన కాపు నాయకులు పోటీపడ్డారు. అయితే ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కావడంతో సునీల్ పేరు తెరపైకి వచ్చింది. ఆలమూరుకు చెందిన ఈయన న్యాయవాది వృత్తిలో అతి తక్కువ సమయంలోనే విశేష గుర్తింపు పొందారు. గోదావరి మధ్యలో వరదల సమయంలో ఒక ప్రత్యేక ద్వీపంగా కనబడే ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన సునీల్ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ఆర్థికంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. అనేక మంది ప్రముఖ న్యాయవాదులు వద్ద శిక్షణ పొంది ఆ వృత్తిలో పటిష్టమైన అవగాహన తెచ్చుకున్నారు. ఆలమూరు కోర్టులో దశాబ్ద కాలంగా తిరిగి లేని ఆధిపత్యాన్ని సాధిస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వంలో రామచంద్రపురం 13వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధ్యతలు చేపట్టి విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఆగష్టు 15 న ఉత్తమ సేవా పురస్కారాన్ని కూడా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. చిన్న వయసులో ఆలమూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడిగా సునీల్ ఎన్నికై అందరి మన్ననలు పొందారు.తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ విభాగంలో సునీల్ కీలకంగా ఉన్నారు. పదిహేను సంవత్సరాల క్రితం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పదవి చేపట్టారు. గత సార్వత్రిక ఎన్నికలలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ త్రి మెన్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. ఇటీవల జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ భాధ్యతలు చేపట్టారు.ప్రజల పక్షాన నిలిచే సునీల్ జెడ్పీ చైర్మన్ గా ఉంటే కూటమి ప్రభుత్వానికి కూడా మంచి గుర్తింపు వస్తుందని చెప్పవచ్చు.



## కాపు కళ్యాణ మండపం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**మండలంలోని చొప్పెల్లలో కాపు కళ్యాణ మండపానికి ప్రహరీ గోడ నిర్మాణానికి కూటమి నాయకులు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఆలమూరు డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ.. ఈ కళ్యాణ మండపం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 16 లక్షలతో ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు. ముందుగా మండల పరిషత్ నిధుల నుంచి రూ. 10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. దీంతో భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు అన్ని విధాల సహకరిస్తున్న స్థానిక కూటమి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ఈ సందర్భంగా స్థానిక కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబర్,13:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు మంగళవారం తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రం కార్యాలయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. స్థానిక ఎన్నికల సమావేశంలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారు కృషితో నర్సిపూడి సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు

**-ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు**



**ఆలమూరు, పెన్ పవర్ అక్టోబర్ 13:**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషితో ఆలమూరు మండలంలోని నర్సిపూడి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సుమారు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. నర్సిపూడి గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో నర్సిపూడి పరిసర గ్రామాల ప్రజలకు లో వోల్టేజి, తదితర విద్యుత్ సమస్యలు తీరనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల దీనికి సంబంధించిన స్థలాన్ని నర్సిపూడి వాటర్ ట్యాంక్ డంపింగ్ యార్డ్ మధ్య కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని గ్రామస్తులందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయించినట్లు తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com